'ఆత్మీయ' పిలుపు

మీలో ఒక్కడిగా ఉంటా..

అంబర్‌పేట: 'సికింద్రాబాద్ ఎంపీగా తనను గెలిపిస్తే మీలో ఒక్కడిగా మీ కష్టాసుఖ్లాలో పాలు పంచుకుంటాను. నా గెలుపులో గౌడ కులస్తులు కీలక పాత్ర పోషించాలి'అని బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఆదివారం బాగ్ అంబర్‌పేటలోని గౌడ్ సంఘం కమ్యూనిటీ హాల్‌లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో ఎన్నికల ఇంచార్జ్ దాసోజ్ శ్రవణ్, కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్, బి.పద్మావెంకట్‌రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి రెడ్డి, హైకోర్టు న్యాయవాది శారదగౌడ్, నాయకులు గిరిధర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, జీవన్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పద్మారావు గౌడ్

మున్నూరు మద్దతుగా...



మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న దానం

కాచిగూడ: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు ఓటమి తప్పదని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన ఆదివారం కాచిగూడలోని మ్యాడం అంజయ్యహాల్‌లో ఆదివారం నిర్వహించిన మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపులు నాగేందర్‌ను ఘనంగా సత్కరించి మద్దతు ప్రకటించారు. మున్నూరుకాపులతోపాటు అన్ని వర్గాల ప్రజలు సికింద్రాబాద్ నలుమూలలా కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. మున్నూరుకాపులతోపాటు పలు సామాజికవర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇటీవల కొత్తగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. ఐదేళ్లుగా కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉండి కూడా సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేయలేకపోవడంతో ప్రజలందరూ ఆయన పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు. మున్నూరుకాపులంతా దానంకు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు పిలుపునిచ్చారు. నాగేందర్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ప్రధానకార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, తోట రఘునాథ్‌రావు, లింగిశెట్టి హనుమంతరావు, కట్టెల సుభాష్, బీఆర్ జితేందర్, కొండూరు వినోద్, లవంగాల అనిల్ కుమార్, ఏనుగుల మాణిక్ ప్రభు, ఐలీ శ్రీనివాస్, ప్యాట రవీందర్, కందికట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే అండగా ఉంటా..

అంబర్‌పేట: మేకిన్ ఇండియాతో అన్ని వృత్తులకు మోదీ ప్రభుత్వం చేయూతనిచ్చిందని సికింద్రాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మాజీ కార్పొరేటర్ వనం రమేష్ అధ్యక్షతన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనను మళ్లీ ఎంపీగా గెలిపిస్తే అన్ని వర్గాల అభ్యున్నతికిపాటు పడతానన్నారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కార్పొరేటర్ పావని వినయ్, పద్మశాలీ సంఘం ప్రతినిధులు పుట్ట పాండురంగయ్య, మేడారం బాబారావు, గట్టయ్య, పి.హరి, జైసింహా, శ్రీనివాస్, నర్సింగ్ పాల్గొన్నారు.

బర్కత్‌పురలో..

బర్కత్‌పురలోని వివిధ అపార్ట్‌మెంట్లలో ఆయన పర్యటించి మరోసారి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్, నేతలు ఎస్.సూర్యప్రకాష్ సింగ్, లక్ష్మపురి సత్యనారాయణ, రమేష్ యాదవ్, క్రిష్ణ కుమార్, నవీన్, భరత్, రాజేందర్, సురేష్, అరవింద్, శీర్‌సాగర్, దిలీప్ డంగా, ఎస్.రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

ఘనంగా గాలా ఫెస్ట్-2024



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో ఆదివారం ఫెస్ట్–2024 సెలబ్రేషన్స్ సందడిగా సాగాయి. విద్యార్థులు పాటలు, డ్యాన్సులతో అదరహో అనిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు ఆటాపాటల్లో రాణిస్తేనే వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు.

వైఎంసీఏలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



కాచిగూడ: విద్యార్థులు విద్య, విజ్ఞాన సముపార్జనతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ పి.జోనాథన్ ధర్మరాజ్ పిలుపునిచ్చారు. వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నారాయణగూడ లోని వైఎంసీఏ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న 43వ వార్షిక వైఎంసీఏ సమ్మర్ క్యాంప్ -2024ను ఆయన ప్రారంభించారు. చదువు పేరుతో విద్యార్థులపై ఒత్తిడి పెంచకుండా క్రీడా, సాంస్కృతిక అంశాలలో భాగస్వాముల్ని చేయాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో వైఎంసీఏ గ్రేటర్ ప్రధానకార్యదర్శి ప్రిస్టిలీ గైస్, బీజే వినయ స్వరూప్, భవాని తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశానికి భద్రత

సూర్యనారాయణశర్మ



ప్రచారం చేస్తున్న సూర్యనారాయణశర్మ

ముషీరాబాద్: రాష్ట్ర, దేశాభివృద్ధితోపాటు దేశ భద్రత కోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ అన్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు హర్ ఘర్ మోదీ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ స్థాయిలో అడిక్‌మెట్ డివిజన్‌లోని గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం శర్మ మాట్లాడుతూ సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి మళ్లీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'రెండోస్థానం కోసమే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పోటీ'



కవాడిగూడ: సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యుడిగా కిషన్‌రెడ్డి గెలుపు మరోసారి ఖాయమని ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ అన్నారు. కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం బీజేపీ ఎస్సీ సెల్, ఎంఆర్‌పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కవాడిగూడ డివిజన్ పరిధిలోని పూల్‌బాగ్, పూల్‌బాగ్–2, ఎంసీహెచ్ క్వార్టర్స్, దేవిప్రసాద్‌బాగ్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. రవిందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేష్, పరిమళ్‌కుమార్, బీజేపీ ఓబీసీమోర్చా నాయకులు గజ్జె శ్రీనివాస్, విఠల్ రావు, మహేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి బూటకపు ప్రచారాలు: లక్ష్మణ్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మణ్, పావనివినయ్‌కుమార్

చిక్కడపల్లి: బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ నేతలు బూటకపు ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఆరోపించారు. సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్, సబర్మతినగర్, అన్నానగర్, దోబీఘాట్, మాలబస్తీ, ఎల్లయ్యబస్తీలలో ఆయన స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్‌తో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ బీసీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ పాదయాత్రలో బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, పూసరాజు, ఉమేష్, వీఎస్టీ రాజు, దామోదర్, శ్రీకాంత్, రత్నసాయిచంద్, నవీన్‌కుమార్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని ఏఆర్ హాల్‌లో ముషీరాబాద్ రేడియంట్ హైస్కూల్ 60వ వార్షికోత్సవం, 1 నుంచి 10వ తరగతి వరకు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమోంటోల ప్రదానోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్ భక్తియార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎడ్ల హరిబాబుయాదవ్, బీఆర్‌ఎస్ గ్రేటర్ యువజన కమిటి సీనియర్ నాయకులు ముఠా జైసింహ, ఖదీర్, ఉపాధ్యాయులు ఇర్ఫానా, అఫ్రాఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

కవాడిగూడ: జీహెచ్‌ఎంసీలో డ్రైవర్‌గా పనిచేసిన దిల్‌సుఖ్‌నగర్ నివాసి భూక్య ధర్మయ్య ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా తోటి సిబ్బంది ఆదివారం వీడ్కోలు సమావేశాన్ని కవాడిగూడ వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేశారు. అనంతరం ఎంప్లాయీస్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు బి యాదగిరి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అన్నారు. 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ సిబ్బంది రవి, పోచయ్య, సాగర్, నర్సింగ్ రావు, సదానందం, ఎ యాదగిరి, కుటుంబ సభ్యులు నిర్మల, భూక్య జ్యోతి, ధరావత్ లింగయ్య, సాయికుమార్, సునీత తదితరులు పాల్గొన్నారు.



ధర్మయ్యను సన్మానించిన కవాడిగూడ సిబ్బంది

నేటి నుంచి కాలిగ్రఫీలో ఉచిత శిక్షణ

కాచిగూడ: జీవీఆర్ కరాటే అకాడమీలో సోమవారం నుంచి రోజూ ఉదయం 7 నుంచి 8 గంటల వరకు బాల బాలికలకు 15 రోజుల పాటు కాలిగ్రఫీలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీ బోర్డు చైర్మన్ వేమూరి తాండవకృష్ణ నేతృత్వంలో కాలిగ్రఫీలో ఉచిత శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో సంప్రదించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్: 94941 12424లో సంప్రదించవచ్చు.

నేడు అంబర్‌పేటలో సీఎం రేవంత్ పర్యటన



దిడ్డి రాంబాబు

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారని జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్, సీనియర్ కాంగ్రెస్ నేత దిడ్డి రాంబాబు తెలిపారు. ఆదివారం బర్కత్‌పురలో ఆయన మాట్లాడుతూ నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి వద్ద నిర్వహించే కార్నర్ మీటింగ్‌లో సీఎం ప్రసంగిస్తారని తెలిపారు. సీఎం మీటింగ్‌ను విజయవంతం చేయాలని ఆదివారం కాచిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌తో కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

సంఘసేవకుడు శశిరాజుకు గౌరవ డాక్టరేట్



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ సంఘసేవకుడు ఎంఆర్ శశిరాజుకు ఇంటర్నేషనల్ పీస్ అమెరికా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల పురస్కారం కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా శశిరాజ్‌కు బంధు సొసైటీ హైదరాబాద్ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, ప్రధానకార్యదర్శి ఎర్ర దేవదానం అభినందనలు తెలియజేశారు. కార్మిక నాయకుడిగా భారత రైల్వేలో బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని వారు తెలిపారు.

నివాళి



గురుచరణ్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

ముషీరాబాద్: రాంనగర్ చౌరస్తాలోని అమర వీరుల స్తూపం వద్ద తొలి, మలి తరం తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నేత గురుచరణ్‌సింగ్ చిత్రపటానికి ఆ పార్టీ సీనియర్ నేత ఎర్రం శేఖర్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. గురుచరణ్‌సింగ్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువజన విభాగం నేత ముఠా జైసింహ, రేశం మల్లేష్, సిరిగిరి శ్యామ్, శ్రావణ్, డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ప్రజలు బీఆర్‌ఎస్ వైపే: ఎమ్మెల్యే



ప్రేమ్‌నగర్‌లో ఎమ్మెల్యే కాలేరు ప్రచారం

అంబర్‌పేట: పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్‌లో కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనని ఆదరించినట్లు బీఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు సిద్దార్థ ముదిరాజ్, లవంగం ఆంజనేయులు, రామరావ్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, అతిక్, జాఫర్, మహేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు మద్దతు



నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న నర్సయ్య తదితరులు

ముషీరాబాద్: రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సిన ఆవశ్యకత, అవసరం ఉందని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య అభిప్రాయపడ్డారు. ఆదివారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బట్టల రాంచందర్, కోశాధికారి సురేష్‌కుమార్, కాసుకూరి సుధాకర్, పులిరెడ్డి జైపాల్‌రెడ్డి, పులిపాటి సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ముమ్మర ప్రచారం



అంబర్‌పేట: కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం ఆ పార్టీ నేతలు విస్తృత ప్రచారం చేశారు. ఆదివారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో ఆ పార్టీ సీనియర్ నేతలు బురుజు గల్లీ, చాకలి బస్తీ, కు మ్మరి బస్తీ, పోచమ్మ బస్తీల్లో కరపత్రాలు అందించి కాంగ్రెస్‌కు ఓటు వేయాల్సిందిగా కోరారు. మాజీ కార్పొరేటర్లు జ్ఞానేశ్వర్‌గౌడ్, నారాయణస్వామి, సత్తిబాబు గౌడ్, శంకర్‌గౌడ్, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, పార్టీ ఖైరతాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శంభుల ఉషా శ్రీకాంత్‌గౌడ్, నాయకులు కోటం అనిల్, ప్రభాకర్, గద్దం శ్రీధర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, రావుల సుధాకర్, సి.సుధాకర్, సందీప్‌గౌడ్, కిషోర్, శశిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు



ముషీరాబాద్: మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో జరిగే బహిరంగ సభల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. రాహుల్‌గాంధీకి అనిల్‌కుమార్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా భానుచందర్



చిక్కడపల్లి: టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా డి.భానుచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు చైర్మన్ అశోక్‌గౌడ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం గాంధీనగర్‌లో భానుచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన్నారు.



సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా రాంనగర్ చౌరస్తాలో ఆదివారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకపఠనంతో మానసిక వికాసం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న త్రినాథరావు, డీవీవీఎస్, అలివేలు

చిక్కడపల్లి: మానసిక వికాసానికి పుస్తకపఠనం ఎంతో ముఖ్యమని ప్రముఖ గాయకుడు స్వరకెన్నెర సీహెచ్ త్రినాథరావు అన్నారు. ఆదివారం బుక్ రీడింగ్ అండ్ కల్చరల్ సొసైటీ, శ్రీరాగ సినీ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో త్యాగరాయ డీవీవీఎస్ సంకలన పరచిన 'మధురగాన సుమాలు'సంపుటిని ఆవిష్కరణ– పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా రావోయి చందమామ శీర్షికతో నిర్వహించి సినీ సంగీత విభావరి అలరించింది. ఈ కార్యక్రమంలో అలివేలు, మహేందర్‌రెడ్డి, సోమ సుందరం, నాగరాజు, విశ్వనాథ్, హరీష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు విజ్ఞాన శిబిరాలు దోహదం

కేంద్ర బాలసాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ



సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో వెంకటరమణ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా విజ్ఞాన శిబిరాలు ఉండాలని కేంద్ర బాల సాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ అన్నారు. వేసవిలో పిల్లలు సమయాన్ని వృథా చేసుకోకుండా ఇలాంటి విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా అందరికీ అన్నిరంగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, విజ్ఞానదర్శిని కన్వీనర్ టి.రమేష్, బాలోత్సవం కార్యదర్శి ఎన్.సోమయ్య, ఉపాధ్యక్షులు సుజావతి, కోశాధికారి బుచ్చిరెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాప్రస్థానం గొప్ప కవితాసంకలనం



చిక్కడపల్లి: శ్రమజీవుల సౌభాగ్యం కోసం శ్రీశ్రీ కవితాశక్తిని ధారపోశారని ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి అన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి, కుసుమ ధర్మన్న కళాపీఠం, త్యాగరాయగానసభ సంయుక్తాధ్వర్యంలో గుండవరపు హనుమంతరావు హాలులో ఆదివారంరాత్రి మహాకవి శ్రీశ్రీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీశ్రీ మహాప్రస్థానం ఒక గొప్ప కవితా సంకలంగా చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ చేపట్టని ప్రక్రియ లేదన్నారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి, ప్రముఖులు గంటా మనోహర్‌రెడ్డి, పీవీపీ అంజనీకుమారి, రాధాకు సుమ, బడేసాబ్, రామకృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌కు ఆచరణాత్మక ప్రణాళికలు అవసరం



సదస్సులో హర్షిత్ శ్రీ వాస్తవ, నవనీత్ ఆనంద్

చిక్కడపల్లి: సివిల్స్ అభ్యర్థులు ఆచరణాత్మక అధ్యయన ప్రణాళికలు రూపొందించుకోవాలని 2023 సివిల్స్‌లో ఆలిండియా 499 ర్యాంకర్ నవనీత్ ఆనంద్, 52 ర్యాంకర్ హర్షిత్ శ్రీవాస్తవ్ అన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని విజన్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో ఆదివారం ఉదయం సివిల్స్ అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. విజన్‌సంస్థ బ్రాంచ్ హెడ్‌హరికృష్ణసింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో 'సివిల్స్ పరీక్షలు ఎలా రాయాలి', 'ప్రిలిమినరీ, మెయిన్స్ , ఇంటర్వ్యూలలో ఎలాంటి ప్రశ్నలు వస్తాయి', 'ఎలా ప్రిపేర్ కావాలి, సమయపాలన ఎలా ఉండాలి'వంటి అంశాలను వారు అభ్యర్థులకు కూలంకషంగా వివరించారు. సివిల్స్ పరీక్షల ప్రిపరేషన్‌లో ప్రేరణ కొనసాగించడానికి కావాల్సిన వ్యూహాలను అందించారు. ఈ ఉచిత సెషన్‌కు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి అభ్యర్థులు తరలివచ్చారు. యూపీఎస్సీలో విజయం సాధించాలనుకునేవారికి స్ఫూర్తి కలిగేలా ర్యాంకర్లు ప్రసంగించారు.